# INTERNATIONAL GIRL CHILD DAY

In view of International Girl Child day held on 11 of October 2023 was conducted by NSS Unit and women empowerment cell YSRV GDC Vempalli.In this programme principal of the college and empowerment convener Dr.L.Nagalakshmi Devi,NSS Coordinator Dr.M.Obul Reddy,staff and students participated in the Programme and gave the addressed the students about International Girl Child day.

## దేశ భవిష్యత్‌లో బాలికలే కీలకం



**విశాలాంధ్ర-వేంపల్లె:** దేశ భవిష్యత్‌లో బాలికలే కీలకమని ప్రిన్సిపల్ చెరసాల యోగాంజనేయులు అన్నారు. స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంల అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలోని మానసిక శారీరక రుగ్మతులనను బాలికల నుంచి దూరం చేసినప్పుడే అంతర్జాతీయ బాలికల దినోత్సవానికి సార్థకత లభిస్తుందన్నారు. మహిళా సాధికారత అధ్యక్షురాలు డాక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు వివక్ష వంటి విషయాలను వివరించారు. ఎన్‌ఎస్‌ఎస్ అధికారి డాక్టర్ మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ విభిన్న దేశాలలో మహిళలు పురుషుల మధ్య ఉన్న వ్యత్యాసాలను వివరిస్తూ వాటిని ఎదుర్కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కంప్యూటర్ విభాగాధిపతి కిరణ్మయి మాట్లాడుతూ మనకున్న హక్కులను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత శిఖరాలను చేరాలన్నారు.ఆంగ్ల అధ్యాపకురాలు రాధికా మాట్లాడుతూ సమాజంలో ఉన్న విద్వేషాలను రూపుమాప దంలో బాలికల శక్తి అమోఘమన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఓబులరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం




**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం మహిళా సాధికారత సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు పాల్గొని మాట్లాడారు. సమాజంలోని మానసిక, శారీరక రుగ్మతలను బాలికల నుంచి దూరం చేసినప్పుడే బాలికల దినోత్సవానికి సార్థకత లభిస్తుందన్నారు. ఆడ పిల్లలు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రపంచానికి తెలియజేసేందుకు ప్రతి సంవత్సరం అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆడ పిల్లలు అవకాశాలను అందిపుచ్చుకుని అన్ని రంగాల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. విద్యా హక్కు చట్టం, బాల్య వివాహాల వల్ల నష్టాలు, లింగ వివక్షత, విభిన్న దేశాల్లో మహిళలు, పురుషులు మధ్య ఉన్న వ్యత్యాసాలు వంటి అంశాలపై వివిధ అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారి డాక్టర్ ఓబుల్ రెడ్డి, అధ్యాపకులు మల్లేశ్వరమ్మ, రాధిక, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.